క్లుప్తంగా

రవికుమార్ మృతి తీరని లోటు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ పశ్చిమ గోదావరి జిల్లా కోశాధికారి రావి రవికుమార్ ఆకస్మిక మృతి ఆర్టీసీ ఉద్యమాలకు తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ శుక్రవారం సంతాపం తెలిపారు. రవికుమార్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి



డీఎస్ఓను సత్కరిస్తున్న రేషన్ డీలర్ల సంఘ నేతలు

ఏలూరు(మెట్రో): జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన విలియమ్స్‌ను రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు, ఏలూరు జిల్లా అధ్యక్షుడు తలారి రామకృష్ణ, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డీఎస్ఓ మాట్లాడుతూ రేషన్ డీలర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలని టైమింగ్స్ తప్పనిసరిగా పాటించాలని, రేషన్ పంపిణీ సక్రమంగా పూర్తి చేసి ప్రభుత్వానికి, జిల్లాకి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు కేఎస్‌వీ ప్రసాద్, నూజివీడు డివిజన్ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రసాద్ రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు యు.జయరాజు, ఏలూరు డివిజన్ అధ్యక్షుడు సిపాని రాజశేఖర్, పెదపాడు అధ్యక్షుడు లక్ష్మణరావు, ఉంగుటూరు సెక్రటరీ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

16 నుంచి వ్యాయామ కళాశాల తరగతులు

దెందులూరు: గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాల తరగతులు ఈ నెల 16 సోమవారం నుంచి ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.నతానియల్ తెలిపారు. శుక్రవారం కళాశాలలో ఆయన మాట్లాడుతూ కళాశాల నుంచి విద్యార్థులకు ఈ మేరకు సమాచారం అందించామన్నారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టాలి

పెదపాడు: వసతి గృహాల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టి, మలాథియాన్ స్ప్రే చేయాలని పీహెచ్‌సీ అధికారి డాక్టర్ సత్యనారాయణ తెలిపారు. వట్లూరు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో శుక్రవారం దోమల మందు పిచికారీ చేశారు. డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మండలంలోని ప్రతి హాస్టల్‌లో విద్యార్థులు దోమల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఫ్రైడే డ్రై డే, మలేరియా నివారణ మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మలేరియా అధికారి జె.గోవిందరావు, ఆరోగ్య విస్తరణాధికారి కృష్ణారావు పాల్గొన్నారు.

ఏలూరు జీజీహెచ్‌లో సేవలు అధ్వానం

- సిబ్బందిలో తీవ్ర నిర్లక్ష్యం
- రోగులకు అందని వైద్య సేవలు, సౌకర్యాలు

ఏలూరు టౌన్: ఏలూరు సర్వజన ఆసుపత్రిలో రోజురోజుకు వైద్య సేవలు, రోగులకు సౌకర్యాలు అధ్వానంగా మారుతున్నాయి. జిల్లా ఆసుపత్రి నుంచి బోధనాసుపత్రి (సర్వజన)గా అభివృద్ధి చెందినా ప్రజలకు మాత్రం ప్రయోజనం లేకుండా పోతోంది. ఒకవైపు ప్రభుత్వం ప్రజల వైద్యసేవలపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుండగా, ఇదే అదనుగా వైద్య సిబ్బంది, అధికారులు రోగులను పట్టించుకునే పరిస్థితి లేకుండా పోతోంది. మూడు రోజుల క్రితం ఏలూరు జీజీహెచ్‌లోని మాతాశిశు విభాగంలో ఏకంగా కొవ్వలికి చెందిన భవానీ అనే గర్భిణికి కాలం చెల్లిన మందులు ఇవ్వగా, బాధ్యతను విస్మరిస్తూ వైద్య అధికారులు సైతం నిర్లష్టంగా వ్యవహరిస్తున్నారు.

ఏలూరు జీజీహెచ్‌కు జిల్లా వ్యాప్తంగా అయా ప్రాంతాల నుంచి ప్రతి రోజూ 900 నుంచి 1200 మంది వరకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఓపీ వైద్య సేవలకు వస్తూ ఉంటారు. వృద్ధులు, వికలాంగులు, దీర్ఘకాలిక రోగులు, రోడ్డు ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి నడవలేని క్షతగాత్రులు ఇలా అనేక మంది వైద్యానికి వస్తూ ఉంటారు. ఇక రోగులకు స్కానింగ్, రక్త, నీరుడు పరీక్షలకు వైద్యులు రిఫర్ చేస్తూ ఉంటారు. వీరిని తీసుకువెళ్లేందుకు జీజీహెచ్‌లో సహాయకులు ఉంటారు. కానీ వీరెవ్వరూ ప్రస్తుతం తమ విధులను నిర్వర్తించే పరిస్థితి కానరావటం లేదు. రోగుల బంధువులే స్ట్రెచర్లు, వీల్ చైర్లు తోసుకువెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది. తమ అవసరం కాబట్టి తమరే స్ట్రెచర్ ఖాళీగా ఉంటే తీసుకువెళ్లి పరీక్షలు చేయించుకుని తీసుకురావాలనే ధోరణిలో సిబ్బంది వ్యవహరించటంపై రోగుల బంధువుల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



ఏలూరు జీజీహెచ్‌లో స్కానింగ్‌కు వ్యక్తిని స్ట్రెచర్‌లో తీసుకువెళుతున్న బంధువులు



ఓపీ చూపించేందుకు మహిళను వీల్‌చైర్‌లో తీసుకువెళుతున్న ఆమె బంధువు

పడకేసిన అత్యవసర సేవలు

ఏలూరు జీజీహెచ్‌లో అత్యవసర సేవలు పడకేశాయి. రోడ్డు ప్రమాదాలు, కొట్లాటలు, తీవ్ర అనారోగ్యంతో బాధపడేవారిని అత్యవసర (ఎమర్జెన్సీ) విభాగానికి తీసుకువస్తూ ఉంటారు. అత్యవసర విభాగం బయట స్ట్రెచర్లు లేదా వీల్‌చైర్లు తీసుకువెళ్లి వారిని లోనికి తీసుకురావాల్సిన సిబ్బందిలో అలసత్వం పెరిగిపోయింది. తమకేమీ పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వైద్య సిబ్బంది తమకేమీ పట్టనట్లు చూస్తూ ఉండిపోతున్నారు. అధికారులు సిబ్బందిపై అజమాయిషీ చేసే అవకాశాలు లేకుండా పోయాయి. రాజకీయ జోక్యం ఎక్కువగా ఉండడంతో ఎవరైనా రాజకీయ నేతల సిఫార్సులు ఉంటే తప్ప సరైన వైద్యసేవలు, సౌకర్యాలు అందే పరిస్థితి లేకుండా పోతుంది. దీనిపై హాస్పిటల్ ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి, సిబ్బందితో విధులు సక్రమంగా చేయిస్తే తప్ప ప్రజలకు మెరుగైన సేవలు అందే అవకాశం లేదని పేర్కొంటున్నారు.

వైద్య సేవలు నిర్వీర్యం



ఏలూరు సర్వజన ఆసుపత్రిలో ప్రజలకు వైద్య సేవలు అందే అవకాశం లేదు. కనీసం రోగులను పట్టించుకునే నాధుడే లేడు. జిల్లా ఉన్నతాధికారులు ఏలూరు జీజీహెచ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి. జిల్లా కేంద్రంలో ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం అత్యాధునిక వైద్య పరికరాలు, వైద్య నిపుణులను నియమించినా, సిబ్బందిలో పనిచేయాలనే చిత్తశుద్ధి కరువైంది. ప్రజల బాధలు పట్టించుకోవటం లేదు.

– ప్రత్తిపాటి తంబి, న్యాయవాది, ఏలూరు

వృద్ధులను ఆదరించాలి



సదస్సులో మాట్లాడుతున్న రత్నప్రసాద్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వృద్ధులు ఆదుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ అన్నారు. ఈ నెల 15న వయోవృద్ధుల వేధింపుల అవగాహన దినోత్సవం సందర్భంగా ప్రజలను చైతన్య పరిచే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక సీనియర్ సిటిజన్ అసోసియేషన్ హాల్లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రత్నప్రసాదు మాట్లాడుతూ నేటి సమాజంలో 63 శాతం వృద్ధులు నిరాధారణకు గురవుతున్నారని, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ పోయిన తర్వాత పిల్లలకు తల్లిదండ్రులపై బాధ్యత లేకుండా పోయిందని వివరించారు. తల్లిదండ్రుల రక్షణ, పోషణ, వైద్యం, మొదలైన సౌకర్యాలను కల్పించాల్సిన బాధ్యత పిల్లలపై ఉందని చెప్పారు. నిరాధారణకు గురైన వృద్ధులకు న్యాయ సహాయం కోసం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థలు లేదా మండల న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించవచ్చని సూచించారు. సదస్సులో న్యాయవాది రత్నరాజు, ఏలూరు వయోవృద్ధుల అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్‌వీవీఎస్ ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

క్రీస్తు పూర్వమే యోగా ప్రస్తావన



యోగా కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు, విద్యార్థులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): భారత దేశంలో యోగా ప్రస్తావన క్రీస్తు పూర్వం 5000 సంవత్సరాల క్రితమే ఉన్నదని, సింధు లోయ నాగరికత తవ్వకాలలో ధ్యాన భంగిమలోనున్న పశుపతి, యోగాసనాలకు సంభందించిన మానవ టెర్రకోట ముద్రికలు లభించాయని రాష్ట్ర పురావస్తు ప్రదర్శనశాలల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ కె.తిమ్మరాజు అన్నారు. యోగాంధ్రలో భాగంగా తిమ్మరాజు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా మ్యూజియంలో శుక్రవారం యోగా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా తిమ్మరాజు మాట్లాడుతూ హిందూ, బౌద్ధ, జైన మత గ్రంథాల్లోను, ప్రతిమా లక్షణాల్లోను యోగా ప్రస్తావన కనిపిస్తుందని తెలిపారు. దీని ఆధారాలన్నీ భారత దేశంలోనే ఉన్నాయని చెప్పారు. ప్రసిద్ధ చారిత్రక స్థలాల్లో, మ్యూజియంలలో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహించటం ద్వారా ప్రజల్లో యోగా పట్ల అవగాహన పెంపొందిస్తున్నట్టు తెలిపారు. దత్త క్రియయోగా నిపుణులు వేణుగోపాల్ లునాని, యోగా ఉపన్యాసకులు పి.సాంబశివ రావు, సాయి లలితా ధ్యాన పీఠం చైర్మెన్ శ్యామలా దేవి మాట్లాడుతూ దైనందిన జీవితంలో యోగ సాధన ద్వారా శారీరక, మానసిక రుగ్మతలను పారదోలి, రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చని వివరించారు. సిబ్బంది సుమారు 100 మంది స్కూల్ విద్యార్థులతో ఆసనాలు, ప్రాణాయామ సాధన చేయించారు. మానవత స్వచ్ఛంద సేవాసంస్థ, జిల్లా కేంద్ర నియంత్రణ - విద్యా నిధి చైర్మన్ ఆలపాటి నాగేశ్వర రావు మాట్లాడుతూ నేటి బిజీ లైఫ్‌లో అందరూ ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తోందని తద్వారా బీపీ, షుగరు, ఇతర జబ్బులు పెరుగుతున్నాయని చెప్పారు. వీటిని శరీరంలోకి రాకుండా యోగాసనాలు, ప్రణాయామం ద్వారా చేయవచ్చని తెలిపారు. సమావేశంలో ఏలూరు జిల్లా మ్యూజియం ఇన్‌చార్జి సత్యవతి, టెక్నికల్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యం, పురావస్తుశాఖ సిబ్బంది, అక్షర పబ్లిక్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి

ఎంపీపీ శ్రీనివాసరాజు



మాట్లాడుతున్న తహసీల్దార్ విజయకుమార్‌రాజు

దెందులూరు : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తానే గ్రామాలు అభివద్ధి చెందుతాయని ఎంపీపీ శ్రీనివాసరాజు అన్నారు. శుక్రవారం ఏలూరు రూరల్ మండలం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన ఏలూరు మండల సర్వసభ్య సమావేశానికి శ్రీనివాసరాజు అధ్యక్షత వహించారు. పాలగూడెం, జాలిపూడి గ్రామ సర్పంచులు పి.సునీత, నవ్య మాట్లాడుతూ గ్రామాల్లో అర్హులైన పేదలకు ఇచ్చిన జగనన్న ఇళ్ల స్థలాలను త్వరితగతిన అప్పగించాలని కోరారు. నూతన తహసీల్దార్ జి.విజయకుమార్ రాజు మాట్లాడుతూ సమస్య ఉన్న గ్రామాల్లో సర్వేలు చేసి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. జాలిపూడి గ్రామ సర్పంచ్ దివ్య మాట్లాడుతూ తాను సర్పంచ్‌గా ఉంటే ప్రభుత్వ ఉద్యోగిని అని మెసేజ్ వచ్చిందని, దీంతో తన కుమారుడికి తల్లికి వందనం రాదని సమాచారంలో ఉందని తెలిపారు. కొందరు సర్పంచులు ప్రభుత్వ ఉద్యోగులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఎంతఓట తోట అరుణ్ సమాధానమిస్తూ తల్లికి వందనం వచ్చే నెలలో విద్యార్థుల తల్లుల ఖాతాలకు జమవుతుందని, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగులని మెసేజ్ వచ్చిన సంగతి తనకు తెలియదని చెప్పారు.

చెరువుల కొట్టివేతలో విపక్ష తగదు

గ్రామ సర్పంచ్ రఘు మాట్లాడుతూ కొల్లేరులో అక్రమ చేపల చెరువులు కొట్టేసే ప్రక్రియలో వివక్ష తగదని అన్నారు. కొల్లేరు ఫారెస్ట్ రేంజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కొల్లేరులో ఉన్న 7,500 ఆక్రమిత చెరువుల్లో 5450 చెరువులను కొట్టేశామని తెలిపారు. ఇంకా 634 చేరువులు కొట్టాల్సి ఉందని అన్నారు. వీటిని వారం రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించకపోతే తామే కొట్టించేస్తామని స్పష్టం చేశారు. ఉద్యానవన అధికారి మాట్లాడుతూ ఏలూరు రూరల్ సమీప ప్రాంతాల్లో ఉద్యానవన సాగుకు అవకాశం లేకపోవడంతో గట్లపై కోకో మొక్కలు సాగు చేస్తే ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. కొక్కిరాయలంక గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ లోతట్టులో ఉన్న విద్యుత్ స్తంభాల స్థానంలో కొత్త స్తంభాలు ఏర్పాటుచేయాలని కోరారు. ఏలూరు మండల మత్స్య శాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు ప్రతి చెరువుకు యూనిట్ నెంబర్ ఏర్పాటు చేస్తామన్నారు. నెంబర్ ట్రాక్ చేయడం ద్వారా పూర్తి వివరాలు తెలుస్తాయని చెప్పారు. విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధాన మంత్రి సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దళిత గిరిజనులకు పూర్తి సబ్సిడీతో విద్యుత్ శాఖ ఇవ్వనున్నట్టు చెప్పారు. చాటపర్రు పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రదీప్ మాట్లాడుతూ వైద్యశాలలో తేలు, పాము, గుండెపోటు సంబంధించి అన్ని ఇంజక్షన్లు, మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్‌డబ్ల్యూఓ.శ్రీనివాస్, ఏఓ జీవన సంధ్య ఇతర శాఖల అధికారులు తమ శాఖల సమాచారాన్ని వివరించారు. ఎంపీపీ శ్రీనివాసరాజు మాట్లాడుతూ అభివద్ధి సంక్షేమ పథకాల సమాచారం ముందుగా ఇచ్చి ప్రజా ప్రతినిధులను గౌరవించాలని కోరారు.

కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

కూరగాయలు	కిలో ధర	కూరగాయలు	కిలో ధర
టమాటాలు	30	అరటి కాయ (1)	06-08
వంకాయలు (గులాబీ)	24	చిక్కుడు కాయలు	80
వంకాయలు (కాంతులు)	34	బీక్లచిక్కుడు	--
వంకాయలు (తెలుపు)	30	చామదుంపలు	48
బెండకాయలు	24	ములక్కాడలు	08, 10
పచ్చిమిర్చి	30	కంద	--
కాకర కాయలు	46	బీట్‌రూట్	36
బీరకాయలు	30	కీరా దోస	40
బీరకాయలు (పందిరి)	44	ఫ్రెంచ్‌బీన్స్	90
క్యాబేజీ	24	అల్లం	64
క్యారెట్	36-45	కొత్తిమీర (కట్ట)	25
దొండకాయలు	24	పాలకూర	12
బంగాళదుంపలు	30	తోటకూర	10
ఉల్లిపాయలు	26	చుక్కకూర	12
గోరుచిక్కుడు	40	గోంగూర	07-10
దోసకాయలు	20	పుదీనా	05
ఆనబకాయ (1)	10-15	క్యాప్సికమ్	80
పొట్లకాయ(1)	20	చిలకడదుంప	40

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్ (ఇంద్ర)	21.00	26
ఏలూరు - జీడిమెట్ల (ఈసీఐఎల్) (ఇంద్ర)	21.30	29
ఏలూరు -బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	33
ఏలూరు - బీహెచ్ఈఎల్ (స్టార్ లైనర్ నాన్ఏసీ స్లీపర్)	22.30	07
ఏలూరు - అమరావతి (ఇంద్ర)	19.00	రద్దు

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.45	4820	17
ఏలూరు -బీహెచ్ఈఎల్	21.15	4822	19
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	13
ఏలూరు -బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	10.45	4798	24
ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం	21.15	4802	25
ఏలూరు - బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం	21.00	4804	31
ఏలూరు -ఈసీఐఎల్	22.30	4814	16
ఏలూరు - తిరుపతి	16.00	4830	34

మెరుగైన వైద్యం అందించాలి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, నాణ్యమైన మందులు ఉచితంగా సరఫరా చేయాలని సీపీఎం ఏలూరు జిల్లా కమిటీ తరపున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి ఒక ప్రకటన విడుదల చేశారు. ఏలూరు సర్వజన ఆసుపత్రిలో వైద్య సేవలు రోజురోజుకు దిగజారి పోతున్నాయని ఆరోపించారు. ప్రజల ప్రాణాలకు లెక్క లేకుండా పోతుందని, అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల గర్భిణులకు కాల పరిమితి దాటిన మందులను ఇవ్వడమే ఇందుకు నిదర్శనమని వివరించారు. ఏలూరు రూరల్ పాలగూడెం ప్రాంతానికి చెందిన భవాని అనే గర్భిణీ ఈ నెల 11న జీజీహెచ్‌కు వైద్యం కోసం వచ్చిందని, పరీక్షించిన వైద్యులు ఆమెకు మందులు చీటీ ఇచ్చారని, కౌంటర్ నుంచి ఇచ్చిన కాల పరిమితి దాటిన మందులను సిబ్బంది ఇవ్వగా, ఆమె కుటుంబ సభ్యులు విషయం గ్రహించడంతో ప్రమాదం తప్పిందని వివరించారు. ఈ పరిస్థితికి పూర్తిస్థాయిలో సూపరింటెండెంట్ పోస్టును భర్తీ చేయకపోవడం, ఇన్‌చార్జులతో నెట్టుకు రావడం, వైద్యులు సిబ్బంది అలసత్వంగా వ్యవహరించడమే కారణమని తెలిపారు.

బ్యాంకు ఖాతాలు తెరవండి

ఏలూరు (ఆర్ఆర్‌పేట): తల్లికి వందనం పథకానికి అర్హులైన వారితో తప్పనిసరిగా తల్లి / సంరక్షకుల పేరున బ్యాంక్ ఖాతా తెరవాలని, ఆ ఖాతాలకు ఎన్‌పీసీఐ లింక్ చేయించాలని ఏలూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ సంయుక్త సంచాలకులు ఎం ముక్కంటి అధికారులను ఆదేశించారు. ఈ విద్యా సంవత్సరంలో 9, 10వ తరగతి, ఇంటర్మీడియట్ 2వ సంవత్సరం చదువుచున్న విద్యార్థులు మొత్తం 8,028 మందిని ఈ పథకానికి అర్హులుగా గుర్తించామన్నారు. ఈ జాబితాలను ఏఎస్‌డబ్ల్యూలు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు, వెల్ఫేర్, ఎడ్యుకేషనల్ అసిస్టెంట్లకు పంపామని తెలిపారు. శనివారం రెండో శనివారం అయినప్పటికీ పోస్టల్ డిపార్ట్‌మెంట్ పనిచేస్తుందని పోస్టల్ డిపార్ట్‌మెంట్ జిల్లా సీనియర్ మేనేజర్ తెలిపారని వివరించారు. అకౌంట్లు ఓపెన్ చేయటానికి వారు అందుబాటులో ఉంటారని చెప్పారు. ప్రతి వార్డు, గ్రామ సచివాలయాలు కూడా ఈ మెగా డ్రైవ్ కోసం ఓపెన్ చేసి సంబంధిత సిబ్బంది ఉదయం నుంచి కార్యక్రమం ముగిసే వరకు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు.

సంక్షేమ బోర్డును పరిరక్షించాలని ధర్నా



ధర్నా చేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమ బోర్డును పరిరక్షించాలని ఐఎఫ్‌టీయూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రెసిడెంట్ బద్దా వెంకట్రావు కోరారు. శుక్రవారం డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన, ఇతర నిర్మాణ కార్మికులకు చట్ట రూపంలో ఏర్పడిన సంక్షేమ బోర్డును నడిపించడం లేదని అన్నారు. ఆ బోర్డులో ఉన్న అనేక పథకాలకు భవన, ఇతర నిర్మాణ కార్మికులు ఏపీలో 20,22,485 మంది లేబర్ డిపార్ట్‌మెంట్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకుని ఉన్నారని తెలిపారు. భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను ప్రభుత్వాలు అవసరాల కోసం ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. ఐఎఫ్‌టీయూ ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్మిక వర్గం కోసం ఏర్పడిన సంక్షేమ బోర్డును పరిరక్షించి, దరఖాస్తు చేసుకున్న నిర్మాణ రంగ కార్మికులకు నగదు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యాలయం నుంచి జూట్ మిల్ వద్ద ఫ్లై ఓవర్ ఫైర్ స్టేషన్ కోర్టు సెంటర్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ బీసీఎల్ కార్యాలయానికి చేరుకుని ధర్నా చేశారు. కార్యక్రమంలో ఏపీ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం ఏలూరు నగర అధ్యక్షులు కాకర్ల శ్రీను, తల్లి గంగరాజు, నవుడు నెహ్రూ బాబు, మీసాల రమణ, విజయ్, మంగరాజు రాము, కోరాడ అప్పారావు, కొండలరావు, దుర్గారావు, వెంకన్న, గుంజ వెంకటేశ్వరరావు, మోహన్, తాతారావు, సందకం అప్పారావు, చక్రి బాబు, బగాది రమణ, నాయుడు, వర్మ, ఉగాది జనార్ధన్, కనకరాజు, తమ్మినేని రాము, మజి శ్రీను, త్రినాధ్, నకిరెడ్డి లక్ష్మణ్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

జూలై 1న జగన్నాథ రథయాత్ర

ఏలూరు (ఆర్ఆర్‌పేట): అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం ఆధ్వర్యంలో ఏలూరు నగరంలో జూలై 1వ తేదీన శ్రీ జగన్నాథ రథయాత్ర నిర్వహించనున్నట్టు ఆ సంస్థ ఏలూరు నిర్వాహకుడు రాధా వల్లభ దాస్ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారపు పేట లునాని పార్కు వద్ద నుంచి యాత్ర ప్రాంభమై ఫైర్ స్టేషన్ సెంటర్, రామచంద్రరావు పేట, 1టౌన్, మెయిన్ బజారు, మీదుగా రామకోటి ప్రాంగణానికి చేరుకుంటుందని పేర్కొన్నారు. నగరంలో మూడోసారి నిర్వహిస్తున్న ఈ యాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలు, కీర్తనలు, నృత్యాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తులందరికీ ప్రసాద వితరణలతో కొనసాగుతుందని తెలిపారు.

ప్రకటన

మా క్లయింటు ఏలూరు జిల్లా, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా ఏలూరు అశోక్ నగర్ అశోక స్తంభం సమీప డోర్ నెం. 24ఎ -8-7/సి కాపురస్తులు [illegible]

[illegible]

పలివేటి లక్ష్మీనారాయణ,
ఎమ్.మల్లికార్జునశాస్త్రి,
అడ్వకేట్లు,
29-4-17/2, గవర్నర్ పేట,
కోదండరామిరెడ్డి వీధి,
విజయవాడ-520002

పలువురికి వైఎస్సార్ సీపీ పదవులు

ఏలూరు టౌన్: వైఎస్సార్ సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో పలువురు నాయకులకు పదవులు దక్కాయి. పార్టీ ఏలూరు నగర కమిటీలో ఉపాధ్యక్షులుగా ఎండీ రియాజ్‌అలీఖాన్, పానుగంటి అశోక్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శులుగా చుక్కా సత్యనారాయణ, పల్లా రమేష్, తలారి రాము, కొప్పుల రంగబాబు, కుప్పాల ఆంజనేయులు నియమితులయ్యారు. నగర కార్యదర్శులుగా రంభా రాజా, కడలి పాండురంగారావు, సాగు శ్రీనివాసరావు, యక్కల నాని, పైడికొండల చిట్టిబాబు, మాచర్ల లోకేష్, గేదెల సూర్యనారాయణ, గొర్రెల శ్రీను, కొండేటి పోతురాజు, బేతపూడి కిరణ్, కందుకూరి మల్లి నియమితులయ్యారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా పోతురాజుల పారయ్య, పాలకొండ దుర్గారావు, గొర్రెల లెనిన్, చాట్రగడ్డ తిమోతీ, వర్రె గణేష్, నాయుడు త్రినాథ్, లేళ్ల మరియమ్మ, పండూరి వెంకట సూర్యనారాయణ, జంపా నాగేశ్వరరావు, మహ్మద్ ఖాన్, గుడివాడ మోహనరావు, షేక్ కరీమ్, షేక్ మోబీనా, తెర్లి లక్ష్మినారాయణ, గొంతిన సూర్యకుమారి, వీర్ల కొండలరావు, కడలి వెంకటేశ్వరరావు, ఆనం నరేంద్ర, శేషు దీపక్ కుమార్, బోశెట్టి సోములు, బైవరపు జగదీష్, శానంపూడి మోహన్, గుడిపూడి కిరణ్, గొర్రుముచ్చు రవి, కుందేటి చిన్న, బొర్రా సుబ్బారావు, కొట్టు నాగభూషణం, యర్రా సూర్యకిరణ్, వేగి బాలాజీ, ఉట్ల హేమకుమార్, మహ్మద్ ఇలియాస్ భాషా, ప్రత్తిపాటి విక్టర్ బాబు, కరణం దుర్గారావు, బొల్లింకల చిన్నారెడ్డి, కాగాని అచ్చిబాబు, శెట్టి వెంకటేశ్వరరావు, బండాడి దుర్గారావు, కింజంగి రాజు, అయినపర్తి శ్యామ్, బత్తుల సతీష, కోనా ఉమమహేశ్వరరావు, గొరిపరిత్త సుస్మిత, పోతిరెడ్డి గోవిందరాజు, పల్లి సత్యనారాయణ, కర్రి ప్రదీప్, ఎండీ అమీర్‌జాన్, ఉత్తరవల్లి శ్రీను, అల్లు అప్పలనాయుడు,అలజింగి నాగరాజు, మర్రి శ్రీనివాస్‌లకు పదవులు దక్కాయి.